'బేటీ బచావో - బేటీ పడావో' దశాబ్ది ర్యాలీలు

వరంగల్ చౌరస్తా/ శాయంపేట/ ఆత్మకూరు, ఫిబ్రవరి 4: హనుమకొండ జిల్లా పరిధిలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమ దశాబ్ది ర్యాలీలు నిర్వహించారు. జనాభాలో బాలికల నిష్పత్తి తగ్గుదలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆశ వర్కర్లు అవగాహన ర్యాలీలు నిర్వహించినట్లు హనుమకొండ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య పేర్కొన్నారు. ఈ నెల 22 నుంచి మార్చి 8వ తేదీ వరకు లింగవివక్ష, బాలికల లింగ నిర్ధారణ పరీక్షల నియంత్రణ చట్టం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుష్టువ్యాధి నివారణ, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. శాయంపేట పీహెచ్‌సీలో 'బేటీ బచావో-బేటీ పడావో'పై ర్యాలీ తీశారు. ఈనెల 10, 17వ తేదీల్లో జరిగే నులి పురుగుల నివారణ కార్యక్రమం గురించి వివరించారు. ఆత్మకూరు పీహెచ్‌సీలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి స్పందన క్యాన్సర్ వ్యాధికి కారణాలు, చికిత్స గురించి వివరించారు. వైద్యాధికారి నర్సింగరావు పాల్గొన్నారు.

శాయంపేట : పీహెచ్‌సీలో ప్రతిజ్ఞ చేస్తున్న ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది

ఆత్మకూరు : అవగాహన ర్యాలీ తీస్తున్న వైద్యులు, సిబ్బంది

11.15గంటలకు వాహనంలో కూర్చున్న హోంగార్డు

11.35గంటలకు డ్రైవర్‌ను తీసుకెళ్తూ..

అధికారితో మాట్లాడుతున్న డ్రైవర్ బంధువు

పైసలు ఇస్తే ఓకే.. లేకుంటే ఫైన్ వేస్తాం

ఆర్టీఏ సిబ్బంది వసూళ్లతో వాహనదారుల తిప్పలు

నయీంనగర్, ఫిబ్రవరి 4 : 'పైసలు ఇవ్వు.. లేకుంటే లోపలికి తీసుకపోయి ఫైన్ వేస్తాం' అంటూ కొందరు ఏంవీఐలు వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది. రోడ్లపై వాహనాలు ఆపి అన్ని పత్రాలు ఉన్నాయా? లేదా? అని చూసి, ఒక వేళ లేకపోతే వెంటనే ఫైన్ విధించాల్సిన అధికారులు తమ ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం. డబ్బులు ఇవ్వకపోతే 'ఇక నీ బండి సంగతి అంతే' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. మంగళవారం ఆర్టీఏ కార్యాలయం ముందే పత్తిలోడ్‌తో ఉన్న వాహనాన్ని ఓ అధికారి ఓవర్‌లోడ్ ఉందని 11.15గంటలకు ఆపాడు. 11.45గంటల వరకు బేరసారాలు చేశాడు. వాహనదారు ఎంతలా బతిమిలాడినా వినకపోయే సరికి చివరికి అక్కడే ఉన్న కార్యాలయానికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అధికారి ఫైన్ వేస్తే వేయాలి.. లేదంటే వెంటనే ఆర్టీఏ కార్యాలయానికి తీసుకుపోవాలి.. కానీ అరగంట ఏం మాట్లాడినట్లు? అని అక్కడున్న పలువురు చర్చించుకున్నట్లు సమాచారం.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
M.A.C.M.A. No. 1 of 2021
Between:-
Kumabam Sudhakar Reddy @ Sudhakar, S/o. Narsi Reddy, aged. 51 years, Occ; Agriculture, R/o. Beerishettigudem village, Narimhulapet Mandal, Warangal District, presently residing at A.C. Reddy Nagar, Shivanagar, Warangal City and District. ....Appellant/Petitioner.
AND
1). Kunduru Niranjan Reddy S/o. Venkat Reddy, Age: Major, Occ:Owner of the Crime vehicle, R/o. H.No. 7-2-40, Hanamkonda, Warangal City and District and 3 others. ....Respondent.
Take notice that, my client Sri. Kumabam Sudhakar Reddy @ Sudhakar, filed a M.A.C.M.A. No. 1 of 2021, before Hon'ble High Court at Hyderabad with a prayer to enhance the awarded amount taking into consideration of the principle of just compensation in M.V.O.P. No. 971 of 2011, on the file of the Hon'ble Motor Accidents Claims Tribunal-cum-VIII-Additional District Judge (FTC), at Warangal, the Hon'ble High court ordered notice for your appearance either in person or through counsel, on or before 19-02-2025, otherwise the case will be decided in accordance with Law, hence this notice.
"As per Hon'ble High Court Order"
K.VENUMADHAV, Advocate
High Court for the State of Telangana,
R/o. H.No.11-9-209 (New), (11-9-88/5 Old)
Anasuya Nilayam, Road No. 2-B,
Laxminagar Colony, Kothapet, Hyderabad-035,
Cell No: 9848111310, 040-24140312.

ఉద్యోగావకాశాలపై ఆర్ట్స్ కాలేజీలో సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 4: సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలోని ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఉద్యోగాకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రమేశ్, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ రెహమాన్, విక్రమ్‌శర్మ, రాకేశ్, ప్రణయ్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో నార్మల్ డెలివరీలు పెంచాలి

- కలెక్టర్ ప్రావీణ్య
- సోలార్ ప్లాంట్‌కు స్థల పరిశీలన
- చౌరస్తా ఆధునీకరణ పనులపై ఆరా

ఎల్కతుర్తి చౌరస్తా సుందరీకరణ పనులపై కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 4 : పీహెచ్‌సీల్లో నార్మల్ డెలివరీల సంఖ్య పెంచాలని, మార్చి 31లోగా 30 ఏండ్లు దాటిన అందరికీ అన్ని రకాల వ్యాధుల స్క్రీనింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని పలు అభివృద్ధి పనుల పరిశీలనతోపాటు పీహెచ్‌సీల్లో తనిఖీలు చేశారు. మొదట ఎల్కతుర్తి ఆధునీకరణ పనులు పరిశీలించి కుడా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేతో పనుల పురోగతిపై ఆరా తీశారు. మధ్యలో ఉన్న విద్యుత్ పోల్స్‌ను పక్కకు వేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు చెప్పారు. డ్రైనేజీ వ్యవస్థకు ఎస్టిమేషన్ వేసి పంపాలన్నారు. మార్చి వరకు పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్ కోసం మడిపల్లి రోడ్డులోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తర్వాత మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సూరారంలో ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రూపుల ఆర్థిక పరిస్థితిపై ఆరా తీశారు. ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో క్యాంటీన్ త్వరగా ప్రారంభించాలని ఎస్‌హెచ్‌జీ సభ్యులకు సూచించారు. పీహెచ్‌సీని సందర్శించి రికార్డులు పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై వైద్య సిబ్బందితో ఆరా తీశారు. కాగా, పలు సమస్యలపై వైద్యుడు శ్రీనాథ్ కలెక్టర్‌కు విన్నవించారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. క్యాన్సర్‌ను ఆదిలోనే గుర్తించి తగిన వైద్యం అందేలా సిబ్బంది చూడాలన్నారు. ఆర్డీవో రమేశ్‌రాథోడ్, డీఎంహెచ్‌వో అప్పయ్య, డీఆర్డీవో శ్రీనివాస్, రెడ్‌కో డీఎం మహేశ్వర్‌రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వెంకటరమణ, ఏడీ మహేశ్, ఆర్టీసీ ఆర్ఎం భానుప్రసాద్, డీఎం ధరంసింగ్, తహసీల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏపీఎం రవీందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, యూత్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఉపాధిహామీ'తో గ్రామాల అభివృద్ధి

హసన్‌పర్తి : ఉపాధిహామీ పథకంతో గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. హసన్‌పర్తి టీటీడీసీలో డీఆర్డీఏ మేన శ్రీను, ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధి పథకం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామ అవసరాలను గుర్తించి ప్రాధాన్యం గల పనులు చేపట్టడం ద్వారా పల్లెలు అభివృద్ధి సాధిస్తాయన్నారు. ఆత్మీయ భరోసా సర్వేను తక్కువ సమయంలో పూర్తి చేసిన ప్రతి ఉద్యోగిని అభినందించారు. ఈ ఏడాది 2.91లక్షల పని దినాలను అధిగమించాలని సూచించారు. ముఖ్యంగా కిచెన్ షెడ్, ప్లాంటేషన్, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అడిషనల్ పీడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

వరంగల్/హసన్‌పర్తి, ఫిబ్రవరి 4 : వడ్డేపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ లైన్ మరమ్మతుల నేపథ్యంలో బుధవారం హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎన్పీడీసీఎల్ డీఈ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విజయపాల్ కాలనీ, వడ్డేపల్లి, టీచర్స్‌కాలనీ ఫేజ్-2, జీఎంఆర్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, చింతగట్టు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున మునిపల్లి, పెంబర్తి, భీమారం, గంటూరుపల్లి వ్యవసాయ బావులకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీ అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సీపీని కలిసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్ పరశురాములు

సుబేదారి, ఫిబ్రవరి 4 : చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మాజీ చైర్మన్, చైల్డ్ రైట్స్ ఫోరం ప్రతినిధి మండల పరశురాములు మంగళవారం పిల్లల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని సీపీ అంబర్ కిశోర్ ఝాకు విన్నవించారు. ఈ మేరకు సోమవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు.

కంప్యూటర్ బహూకరణ

కమలాపూర్, ఫిబ్రవరి 4: మండలంలోని ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గం రవి మంగళవారం కంప్యూటర్ బహూకరించారు. రవికి హెచ్ఎం నిర్మల కృతజ్ఞతలు తెలిపారు.

కళాకారుల ఫోరం మండల కన్వీనర్‌గా మధు

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 4 : తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం మండల కన్వీనర్‌గా రాజోజు మధును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, కన్వీనర్ ఎల్ల పోశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. కాగా, తన నియామకానికి సహకరించిన జిల్లా కో ఆర్డినేటర్ వెన్నమల్ల వెంకటేశ్, గడ్డం సుధాకర్, పోలేటి రాజుకు మధు కృతజ్ఞతలు తెలిపారు. మధుకు కళాకారులు మొలుగూరి జేమ్స్, వేముల శ్రీను, కృష్ణంరాజు, అడ్డూరి సుధాకర్ అభినందనలు తెలిపారు.

అండర్ డ్రైనేజీ డీపీఆర్ సమగ్రంగా ఉండాలి

బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 4 : నగరంలో త్వరలో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ డీపీఆర్‌ను సమగ్ర సమాచారంతో రూపొందించాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో కన్సల్టెన్సీ ప్రతినిధులు, అధికారులతో యూజీడీ డీపీఆర్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని డీపీఆర్‌లో పొందుపర్చాలన్నారు. గ్రేటర్‌లోని ఎస్‌టీపీలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. సమావేశంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈఈలు రవికుమార్, శ్రీనివాస్, సంతోష్‌బాబు, మహేందర్, కన్సల్టెన్సీ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

పంథినిలో వాటర్‌ట్యాంక్‌ను పరిశీలించి అధికారులకు సూచనలు చేస్తున్న సీఈ కే సురేశ్

ఐనవోలు, ఫిబ్రవరి 4 : గ్రామీణ ప్రాంతాల్లో రాబోయే ఎండాకాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజినీర్ సురేశ్ అధికారులను ఆదేశించారు. తాగునీటి ఎద్దడి నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పంథిని, పెరుమాండ్ల గూడెం గ్రామాల్లో మిషన్ భగీరథ, గ్రిడ్, ఇంట్రా అధికారులు వాటర్ ట్యాంకులు, పైపు లైన్లు పరిశీలించారు. సీఈ సురేశ్ సంబంధిత అధికారులతో ఎండాకాలంలో నీటి సమస్యలు రాకుండా ముందస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. వాటర్ ట్యాంకులను నెలలో మూడు సార్లు కచ్చితంగా శుభ్రం చేయాలన్నారు. ప్రతి ట్యాంక్‌పై కచ్చితంగా మూతలు ఉండాలని, వాటికి దోమతెరలు కట్టాలన్నారు. పంథిని 120 కేల్ ట్యాంక్‌కు నీటిని అందించాలన్నారు. బావులు, వాటర్ ట్యాంకుల్లో 10 రోజులకు ఒక్కసారి క్లోరినేషన్ చేయాలన్నారు. ఆయన వెంట ఈఈ రామాంజనేయులు, గ్రిడ్ డీఈ జీవన్ ప్రకాశ్, మిషన్ భగీరథ ఏఈ రవీకుమార్, గ్రిడ్ ఏఈ నీరజారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాలతి ఉన్నారు.

ఐనవోలులో తప్పలతడకగా ఓటర్ లిస్టు

ఐనవోలు: అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు, ఎంపీడీవో, ఎంపీవో

ఐనవోలు, ఫిబ్రవరి 4 : తప్పులతడకగా ఓటర్ లిస్టు ఉందని ప్రతిపక్ష నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు మంగళవారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. స్థానికసంస్థల ఎన్నిక కోసం ముందస్తుగా రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాను అఖిలపక్ష నాయకులకు అందజేశారు. అందులో కొత్తగా అప్లయ్ చేసుకున్న ఓట్లు నమోదు కాలేదని, చాలావరకు తప్పులు ఉన్నాయని ప్రతిపక్ష నాయకులు తెలిపారు. లిస్టును సవరించి కొత్త లిస్టు ఇవ్వాలని కోరారు. ఎంపీవో రఘుపతిరెడ్డి, బీఆర్ఎస్ నుంచి జడ్పీ మాజీ కోఆప్షన్ మెంబర్ గుంషావళి, మాజీ వైస్ ఎంపీపీ తంపుల మోహన్, బీజేపీ నుంచి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మజ్జిగ జయపాల్, కాంగ్రెస్ నాయకుడు బీరం దేవేందర్‌రెడ్డి, సీపీఎం నుంచి కాడబోయిన లింగయ్య, మహేందర్ పాల్గొన్నారు.

తహసీల్‌లో అవినీతిపై ఎస్‌బీ అధికారుల ఆరా

'నమస్తే' కథనానికి స్పందన

కమలాపూర్, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై స్పెషల్ బ్రాంచ్ పోలీసులు మంగళవారం ఆరా తీశారు. 'నమస్తే తెలంగాణ'లో 'పైసలివ్వనిదే ఫైలు కదలదు' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఎస్‌బీ అధికారులు విచారణ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నదెవరు? పనుల కోసం మామూళ్లు తీసుకుంటున్నదెవరు? కార్యాలయంలో చెలామణి అవుతున్న బ్రోకర్లు ఎవరనే దానిపై ఆరా తీసినట్లు తెలిసింది. విచారణ నివేదికను ఉన్నతస్థాయి అధికారులకు అందజేయనున్నట్లు సమాచారం.

నేడు మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న రామలీల

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 4: వీ-గార్డ్, చాయ్ సంస్థ నవ దర్శన్‌లో భాగంగా మానసిక దివ్యాంగుల తల్లిదండ్రులకు బుధవారం బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకురాలు బండ రామలీల, నిర్వాహకులు ప్రొఫెసర్ పద్మ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్‌లో వారు మాట్లాడారు. జనాభాలో 3 శాతం మానసిక దివ్యాంగులు ఉన్నారని, వారు అలా పుట్టకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిర్వాహకులు కోడం కల్యాణ్, వసంత పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత.. ఇద్దరి అరెస్ట్

పట్టుబడిన గంజాయి, నిందితులతో పోలీసులు

పరకాల, ఫిబ్రవరి 4 : అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ కాంత్రికుమార్ పేర్కొన్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్సై శివకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది పరకాల-హనుమకొండ ప్రధాన రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు బ్యాగులతో అనుమానాస్పదంగా కనిపించారు. వెంటనే వారిని ప్రశ్నించగా ఎండు గంజాయిని తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి 41కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని విచారించగా ఒడిశా రాష్ట్రంలోని గొలబంద బలేశ్వరం జిల్లాకు చెందిన ప్రేమందా దాస్, అతడి బామ్మర్ది రంజన్ రౌత్ గంజాయిని ముంబైకి తరలిస్తున్నట్లు తేలింది. వారిపై కేసు నమోదు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.10.27లక్షలు ఉంటుందని సీఐ పేర్కొన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 4 : కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి మరికొంత నిధులు కేటాయిస్తే బాగుండేదని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై ఆర్ట్స్ కాలేజీ అర్థశాస్త్ర విభాగంలో చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వేతన జీవులకు కొంత ఊరట కలిగించారన్నారు. అర్థశాస్త్ర విభాగం అధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన బడ్జెట్ సామాన్యులకు పెద్ద ఊరటగా ఏమీ లేదన్నారు. డాక్టర్ శేషు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, రాష్ట్రానికి నిధుల కేటాయింపులు లేకపోవడం విచారకరమన్నారు. రమేశ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గడ్డి విత్తనాలపై క్షేత్ర ప్రదర్శన

గడ్డిగింజల దిగుబడిపై రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 4 : ముల్కనూరు మహిళా సహకార డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామంలో గడ్డి విత్తనాలు, ఉత్పత్తిపై క్షేత్ర ప్రదర్శన జరిగింది. ముఖ్య అతిథిగా ఐఐఎంఆర్ డైరెక్టర్, న్యూఢిల్లీ శాస్త్రవేత్త హెచ్ఎస్ జాట్ హాజరయ్యారు. గడ్డి గింజల ఉత్పత్తి, అధిక దిగుబడిపై రైతులకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. గడ్డి గింజల ఉత్పత్తిలో అధిక దిగుబడి సాధించడంపై సలహాలు, సూచనలు అందించారు. డెయిరీ అధ్యక్షురాలు బుర్ర ధనశ్రీ, ఐఐఎంఆర్ సీనియర్ సైంటిస్టు భూపేందర్ కుమార్, ఎన్‌డీడీబీ సీనియర్ మేనేజర్ సునీల్‌కుమార్, వినోద్, దీపా బెన్వల్, డెయిరీ జీఎం మార్పాటి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మొరం తరలింపు

ప్రభుత్వ భూమిలో తవ్వుతున్న జేసీబీ

ఆత్మకూరు, ఫిబ్రవరి 4 : మండలంలోని అక్కంపేటలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సంఘం భవనానికి ప్రభుత్వ భూమి నుంచి అనుమతి లేకుండామొరం తరలిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కూస కుమార స్వామి, వార్డు సభ్యులు రేగుల రవీందర్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని అక్కంపేటలో వారు మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ సిబ్బందిని ట్రాక్టర్‌కు డ్రైవర్‌గా ఉపయోగిస్తూ మొరాన్ని మహిళా సంఘ భవనానికి తరలించారు. తమ భూమి నుంచి సైతం మొరం తవ్వకాలు జరిపినట్లు మాజీ సర్పంచ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు మండలంలో ఇష్టం వచ్చినట్లు మొరం తవ్వకాలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

ఆత్మవిశ్వాసంతో క్యాన్సర్‌ను జయించొచ్చు

ర్యాలీలో ఏవీవీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

వరంగల్, ఫిబ్రవరి 4 : ఆత్మవిశ్వాసంతో క్యాన్సర్‌ను జయించొచ్చని ఏవీవీ కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి అన్నారు. మంగళవారం ప్రపంచ కాన్సర్ డే సందర్భంగా ఏవీవీ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కాన్సర్‌పై అవగాహన ర్యాలీ తీశారు. గణాంకాల ప్రకారం ప్రతి రోజు 1600 మంది కాన్సర్‌తో ప్రాణాలు కోల్పుతున్నారని, ప్రతి ఏటా 15 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నట్లు తెలుస్తోందని ప్రిన్సిపాల్ అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమ్యాల శ్రీనివాసరావు, అధ్యాపకుడు శ్రీకాంత్, వలంటీర్లు హరిణి, హాసిని, సాకేత్ పాల్గొన్నారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలనడం అవగాహన రాహిత్యం

నిరసన వ్యక్తం చేస్తున్న ఓసీ జేఏసీ నాయకులు

పరకాల, ఫిబ్రవరి 4 : అగ్రవర్ణ పేదలకు కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని కొందరు డిమాండ్ చేయడం అవగాహన రాహిత్యమని ఓసీ సంఘాల జేఏసీ నాయకులు కొలుగూరి రాజేశ్వర్ రావు, మాడుగుల పాపిరెడ్డి అన్నారు. ఇటీవల తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఓసీ సంఘాల నాయకులు పట్టణంలోని అమరధామంలో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సభలో తీన్మార్ మల్లన్న ఓసీ వర్గాలు, రిజర్వేషన్లపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి నోటికి వచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఎక్కటి రమేశ్, పెండ్యాల విక్రమ్‌రెడ్డి, కేసిరెడ్డి మహేందర్‌రెడ్డి, బూచి ప్రభాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రమేశ్, గందె వెంకటేశ్వర్లు, తోట రవీందర్, రవీందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. Contact: 9949912347, 999896 12347, 63025 53816.
NTW-332462

CHANGE OF NAME
I, RKMOURYA GHANAPURAM S/o. RAMASWAMY R/o. H.No. 20-98/A1, Jai Bheem Nagar. Thorrur municipality and Mandal. Mahabubabad district. Changed my name from GANAPURAM RAMAKRISHNA, S/o. RAMASWAMY to RKMOURYA GHANAPURAM S/o RAMASWAMY for all purposes.

CHANGE OF NAME
I, SYEDA MAHEK, W/o. SYED SADIQ R/o. H.No. 3-9, Madipally Village of Thorrur Mandal. Mahabubabad district. Changed my name from THIRUNAGARI YAMUNA D/o. THIRUNAGARI VIDYASAGER, to SYEDA MAHEK, W/o. SYED SADIQ for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

గీత కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం

క